క్లుప్తంగా

దళారి వ్యవస్థతో రైతులకు తీవ్ర నష్టం

ములకలచెరువు : ములకలచెరువు టమాటా మార్కెట్‌లో దళారి వ్యవస్థ కారణంగా రైతులకు తీవ్ర నష్టం కలుగుతోందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల భాస్కర్ అన్నారు. శనివారం ఆయన మార్కెట్‌యార్డును సందర్శించారు. వందరూపాయల అమ్మకానికి పది రూపాయలు కమిషన్ పేరుతో దళారులు కోత వేస్తున్నారన్నారు. టమాటా క్రేట్లు దించడానికి కూలి వసూలు చేస్తూనే అదే సరుకు దళారుల బండిమీద మళ్లీ లోడింగ్ చేయడానికి కూడా రైతులపై భారం మోపుతున్నారన్నారు. ఈ విధమైన అన్యాయ పద్ధతులు కొనసాగించడం వల్ల రైతులు భారీగా నష్టాలు ఎదుర్కొంటున్నారన్నారు. అప్పుల బారిన పడి ఆత్మహత్యల దిశగా వెళ్లే పరిస్థితి నెలకొంటుందన్నారు. రైతులు ఉత్పత్తి చేసిన పంటలకు సరైన గిట్టుబాటు ధర కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ సెల్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన కలెక్టర్‌కు సన్మానం



కలెక్టర్ శ్రీధర్ చామకూరిని సన్మానిస్తున్న తహసీల్దార్ శివకుమార్

పీలేరురూరల్ : బదిలీపై వెళ్లిన అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరిని పీలేరు తహసీల్దార్ ఎం. శివకుమార్ ఘనంగా సన్మానించారు. శనివారం రాయచోటి కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్‌ను కలసి శాలువతో సత్కరించి వీడ్కోలు పలికారు. రెవెన్యూ అధికారులు, సిబ్బందితో స్నేహపూర్వకంగా మెలిగారని పేర్కొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం



సిద్ధారెడ్డిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

పీలేరు : రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డు పొందిన రెడ్డివారి సిద్ధారెడ్డిని ఘనంగా సన్మానించారు. శనివారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో సిద్ధారెడ్డిని దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఈవో లోకేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు సిద్ధారెడ్డి విశేష కృషి చేశారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు జనార్దన్ రెడ్డి, ఉపాధ్యాయులు భూమిరెడ్డి, రమణారెడ్డి, రవీంద్రరెడ్డి, శివశంకర్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం

కేవీపల్లె : ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం సాగిస్తానని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్. వెంకటేష్ అన్నారు. శనివారం మండలంలోని నారమాకులమిట్టలో ఆయన మాట్లాడుతూ కొన్ని నెలలుగా కొంతమంది అధికారుల అవినీతిపై ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆధారాలతో సహా ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. దీన్ని జీర్ణించుకోలేని కొంతమంది తనను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని చెప్పారు. ఎవరెన్ని ఇబ్బందులకు గురి చేసినా సీపీఐ తరపున తన పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

అన్నదాన ట్రస్టుకు రూ.1.70 లక్షల విరాళం

తంబళ్లపల్లె : మల్లయ్యకొండ కింద అన్నదాన ట్రస్టు ఆధ్వర్యంలో నిర్మాణం చేపడుతున్న షెడ్లకు కురబలకోట మండలం తూర్పురామిగానిపల్లెకు చెందిన సాగసాని రెడ్డప్పరెడ్డి కుమారుడు, భయ్యారెడ్డి, సతీమణి అంజనాదేవిలు శనివారం అన్నదానట్రస్టుకు రూ.1.70 లక్షలు విరాళంగా ఇచ్చారు. విరాళం చెక్కును అన్నదాన ట్రస్టు సభ్యులకు అందజేశారు. దాతల దాతృత్వాన్ని ప్రశంసిస్తూ ట్రస్టు సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. దాతలు విరాళాలు అందజేసి షెడ్ల నిర్మాణానికి సహకరించాలని కోరారు.

25 నుంచి వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

రాజంపేట టౌన్ : మండలంలోని చుండువారిపల్లెలో వెలసి ప్రసిద్ధిగాంచిన వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 25వ తేదీ నుంచి మూడు రోజుల పాటు 13వ వార్షిక బ్రహ్మోత్సవాల అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శనివారం విలేకరులకు తెలిపారు. 25వ తేదీ సాయంత్రం 5 గంటలకు ప్రముఖ పురోహితులు బ్రహ్మశ్రీ నాగుల దుర్గాప్రసాద్, అవధానం కుమారశర్మల ఆధ్వర్యంలో గణపతి పూజతో బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేయనున్నారు. అనంతరం స్వామి వారికి స్వస్తిహవాచనం, అంకురార్పణ, ధ్వజారోహణం, అగ్నిప్రతిష్ట కార్యక్రమాలను జరుపనున్నారు. 26వ తేదీ ఉదయం 8 గంటలకు ప్రాతఃకాల పూజలు, దీక్షాహోమం, పంచామృతాభిషేకం, సాయంత్రం ఆరు గంటల నుంచి లలిత సహస్రనామం, విష్ణు సహస్రనామ పారాయణం కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు. రాత్రి 9 గంటల నుంచి భక్తిపరమైన సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు.

రాజీమార్గమే రాజమార్గం



పీలేరులో కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్



వాల్మీకిపురం కోర్టులో లోక్ అదాలత్

పీలేరురూరల్ : కేసుల పరిష్కారానికి రాజీ మార్గమే రాజ మార్గమని కక్షి దారులకు జడ్జి సూచించారు. జాతీయ లోక్ అదాలత్‌లో 78 కేసులు పరిష్కారమైనట్లు జిల్లా 7వ అదనపు జడ్జి ఆర్. శ్రీలత అన్నారు. శనివారం స్థానిక కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో ఇరువర్గాలను ఒప్పించి వారి అభిప్రాయం మేరకు రాజీమార్గం ద్వారా వివిధ కేసులకు సంబంధించి 78 కేసులు పర్కిరించి రూ. 24,28,548 రికవరీ అయినట్లు జడ్జి వెల్లడించారు. కార్యక్రమంలో ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి జియావుద్దీన్ షేక్, న్యాయవాదులు చిన్నరెడ్డెప్ప, రమణారెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి.సి. పురుషోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

82 కేసులు పరిష్కారం

కలికిరి(వాల్మీకిపురం) : వాల్మీకిపురం జూనియన్ సివిల్ జడ్జి కోర్టులో శనివారం జడ్జి గురు అరవింద్ అధ్యక్షతన నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో 82 కేసులు పరిష్కారమయ్యాయి. వీటిలో ఓఎస్(పర్మినెంట్ ఇంజక్షన్-4, ఓఎస్(నగదు)-6, ఒఈపీలు-3 , సీసీ ఐపీసీ-20, సీసీ(ఏపీ ఎక్సైజ్)-2, సీసీ ఎన్ఐ యాక్ట్-2, ఎస్టీసీ ఎన్ఐ యాక్ట్-4, సీసీ(సాండ్)-1, ఎస్టీసీ ఐపీసీ-2, ఎంసీ-1, డీవీసీ-1, డ్రంగ్ అండ్ డ్రైవ్-8, గేమింగ్ యాక్ట్-28, మొత్తం 82 కేసులకు సంబంధించి విచారించి పరిష్కరించినట్లు జడ్జి ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోషియేషన్ అధ్యక్షుడు మోడెం రవిప్రకాష్, మండల్ లీగల్ సరీ్వసెస్ కమిటీ సభ్యుడు కె.సదాశివరెడ్డి, న్యాయవాదులు, పోలీసులు పాల్గొన్నారు.

తంబళ్లపల్లెలో 186 కేసులు పరిష్కారం

తంబళ్లపల్లె : స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో శనివారం ఇన్‌చార్జి న్యాయమూర్తి కీర్తన అధ్యక్షతన లోక్‌అదాలత్ నిర్వహించారు. ఓస్ డ్లికేషనర్ 1, ఓస్‌పీఐ 1, సీసీఐపీసీ 11, సీసీ అడ్మిషన్లు 4, ఎస్ఐసీ అడ్మిషన్లు 163,పీఎల్‌పీ (బ్యాంకులకు సంబంధించినవి) కేసులు ఆరు ఇరువర్గాల కక్షిదారుల సమ్మతితో పరిష్కరించారు. కేసులకు సంబంధించి రూ.3,21,200 ప్రాపర్టీ వసూలైనట్లు తెలిపారు. ఈ మొత్తాన్ని సంబంధిత కక్షిదారులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు,పోలీసులు, లోక్‌అదాలత్ సిబ్బంది పాల్గొన్నారు.

847 కేసులు పరిష్కారం



లోక్‌అదాలత్‌లో కేసుల రాజీ ద్వారా కక్షిదారులకు నగదు అందజేస్తున్న జడ్జి విజయలక్ష్మి

మదనపల్లె రూరల్ : జాతీయ మెగా లోక్‌అదాలత్‌లో మదనపల్లె న్యాయస్థాన సముదాయాల పరిధిలో 847 కేసులు పరిష్కరించినట్లు అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి పీవీఎస్.సత్యనారాయణమూర్తి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి విజయలక్ష్మి తెలిపారు. శనివారం స్థానిక కోర్టు ఆవరణలో జాతీయ మెగా లోక్‌అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా మదనపల్లెకు చెందిన పి.బాషా, ఎస్.సయ్యద్‌ల నుంచి అప్పు తీసుకున్న పలు కేసులకు సంబంధించి ఇరువర్గాలు రాజీపడటంతో రుణగ్రహీతల వద్ద నుంచి రూ.43లక్షల 23వేల 96 రూపాయలు ఇప్పించారు. 23 సివిల్ కేసుల్లో పరిష్కారం అనంతరం రూ.1,92,08,615 నగదు లబ్దిదారులకు చెల్లించారు. 824 క్రిమినల్ కేసులలో రూ.29,99,350 నగదు బాధితులకు అందజేమన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, న్యాయవాదులు కలీముల్లా, ఎహసానుల్లా, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మదనపల్లె జిల్లా ప్రకటనపై అనుమానాలు తొలగించాలి



కూటమి ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తున్న అఖిలపక్ష నాయకులు

మదనపల్లె రూరల్ : జిల్లాల పునర్విభజనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం, మదనపల్లె జిల్లా ఏర్పాటుపై ప్రజల్లో నెలకొన్న అనుమానాలు తొలగించాలని రౌండ్‌టేబుల్ సమావేశంలో అఖిలపక్షనేతలు డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌పార్టీ నాయకులు రెడ్డిసాహెబ్ అధ్యక్షతన స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ప్రజాసంఘాలు, వామపక్షాలు, మదనపల్లె జిల్లా సాధనసమితి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయాంలో చేసిన జిల్లాల పునర్విభజనపై పలుచోట్ల అసంతృప్తులు వ్యక్తం కావడంతో గందరగోళాన్ని నివారించే దిశగా కూటమిప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా మదనపల్లె జిల్లాను ఏర్పాటుచేస్తామని ప్రకటించిందన్నారు. కూటమిప్రభుత్వం జిల్లాల పునర్విభజనకు సంబంధించి ఏర్పాటుచేసిన మంత్రివర్గ ఉపసంఘం ...ఇప్పటివరకు మదనపల్లెకు అధికారికంగా ఒకసారి రాలేదని, కనీసం తమ అభిప్రాయాలను తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కాపురం, అమరావతి, రంపచోడవరం కేంద్రంగా జిల్లాల ప్రతిపాదన జరుగుతున్నట్లు తెలుస్తోందే కానీ, మదనపల్లె జిల్లా ఏర్పాటుదిశగా అడుగులు పడుతున్నట్లు స్పష్టత లేదన్నారు. ఒకవేళ అదే నిజమైతే, మదనపల్లె జిల్లా సాధన ఉద్యమాన్ని కొనసాగించి, ఆకాంక్షను సాకారం చేసుకుంటామన్నారు. స్థానిక కూటమి ఎమ్మెల్యే షాజహాన్‌బాషా...జరుగుతున్న పరిణామాలపై దృష్టిసారించి, మదనపల్లె ప్రజల కోరిక అయిన జిల్లా సాధన నెరవేరేలా చూడాలన్నారు. కార్యక్రమంలో వీసీకే పార్టీ, బాస్ అధ్యక్షులు పీటీఎం.శివప్రసాద్, సీపీఐ కృష్ణప్ప, మురళీ, బహుజనసేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీవందు, రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు ఎస్.కే.బాషా, మహబూబ్‌పీర్, ఖాసింవలీ, బీసీ సంఘం నాయకులు జయశంకర్, గిన్నెలమనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలతోనే సంతృప్తి



కలికిరి ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కలికిరి : సేవా కార్యక్రమాలతోనే సంతృప్తి కలుగుతుందని వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలను కలికిరిలో వైఎస్సార్‌సీపీ నాయకులు నిరాడంబరంగా నిర్వహించారు. ముందుగా కలికిరి బీడీ కాలని ఎస్.ఎస్ కళ్యాణ మండపం సమీపంలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం కలికిరి ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు అందజేశారు. కార్యక్రమాలలో మండల పార్టీ కన్వీనర్ రమేష్‌కుమార్‌రెడ్డి, నాయకులు ఎంఐ హనీఫ్, రత్నశేఖర్‌రెడ్డి, ఎస్టీడి హరి, భాస్కర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శివాజీ, మహేంద్రరెడ్డి, ద్వారకనాథరెడ్డి, ధనుంజయ, బాబురెడ్డి, వెంటకపతి, వేణుగోపాల్‌రెడ్డి, ఇస్తియాక్, నూరు, నరేష్, రవీంద్రనాథరెడ్డి, జగన్మోహన్, మునిరెడ్డి, గణేష్, విజయ్, శామ్యూల్, యుంగధర్ పాల్గొన్నారు.

వాల్మీకిపురంలో ..

మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి జన్మదినం సందర్భంగా వాల్మీకిపురంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, ఆయన అభిమానులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే కేవీపల్లె, కలకడ మండలాల్లో మాజీ ఎమ్మెల్యే చింతల జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యులు చింతల శివానందరెడ్డి, బిడ్డల కేశవరెడ్డి, నీళ్ళ భాస్కర్, జే క్రిష్ణమూర్తి, రవీంద్రరెడ్డి, శ్రీనివాసులు, గాంధీపేట రఘు పాల్గొన్నారు.



వాల్మీకిపురంలో అన్నదానం చేస్తున్న నాయకులు

పీలేరులో..

పీలేరు : పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలను వైఎస్సార్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. శనివారం స్థానిక పీఎల్ఆర్ అపార్ట్‌మెంట్ వద్ద కేక్ కట్ చేసి పంచి పెట్టారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఎ.టి. రత్నశేఖర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ జగన్‌మోహన్‌రెడ్డి, నాయకులు మహితా ఆనంద్, చక్రదర్, భానుప్రకాష్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, హరిత, ఉదయ్, సురేంద్రరెడ్డి, కాలనీ చిన్న, బుల్లెట్ శేఖర్, అమరనాథరెడ్డి, షాకీర్, రామిరెడ్డి, లోకనాథరెడ్డి, వి.పి. రమేష్‌రెడ్డి, అశోక్‌నాయుడు, నారే వెంకటరమణారెడ్డి, శ్రీనాథరెడ్డి, చంద్రారెడ్డి, నాగరాజమ్మ, సఫూరా, అరుణ, రాజేశ్వరి, లక్ష్మీ, ఆబీద్, మునీర్, మల్లికార్జునరెడ్డి, ఉబేదుల్లా, సబ్బీర్, చిన్నబాబు, సూరి, రమణ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్లకు ఈ-పోస్ మిషన్లు పంపిణీ



ఈ-పాస్ మిషన్లు పంపిణీ చేస్తున్న సిబ్బంది

మదనపల్లె రూరల్ : రేషన్ షాపు డీలర్లకు కొత్తగా స్మార్ట్ ఈ-పోస్ మిషన్లు పంపిణీ చేసినట్లు సీఎస్ డీటీ ఎన్. ఫిరోజ్‌ఖాన్ తెలిపారు. శనివారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో రేషన్‌షాపు డీలర్లకు ఈ-పాస్ మిషన్ల పంపిణీని ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నూతన ఈ-పోస్ మిషన్ల ద్వారా రేషన్ సరుకుల పంపిణీ మరింత పారదర్శకంగా, సులభంగా జరుగుతుందన్నారు. సరుకుల పంపిణీలో రేషన్‌డీలర్లకు ఎదురవుతున్న ఇబ్బందులు నూతన ఈ-పాస్ మిషన్లతో పరిష్కారమవుతాయన్నారు. కొత్తరకం మిషన్లలో ఫోటోతో పాటు వాయిస్ రికార్డు ఉంటుందన్నారు. పాత మిషన్లను వెనక్కు తీసుకుని, కొత్త మిషన్లు అందజేస్తున్నామన్నారు. రేషన్ సరుకుల పంపిణీ సమయంలో డీలర్లు, కార్డుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. మదనపల్లె నియోజకవర్గానికి సంబంధించి మదనపల్లె అర్బన్, రూరల్..101, రామసముద్రం 38, నిమ్మనపల్లె 25 షాపులకు సంబంధించి నూతన ఈ-పాస్ మిషన్లు పంపిణీ చేశామన్నారు.

జిల్లా టెన్నిస్ జట్టుకు ప్రణీతరెడ్డి ఎంపిక



ప్రణీతరెడ్డి

మదనపల్లె సిటీ : మదనపల్లెకు చెందిన శ్రీధర్ రెడ్డి కుమార్తె ప్రణీతరెడ్డి జిల్లా టెన్నిస్ జట్టుకు ఎంపికైంది. ఈ మేరకు తిరుపతిలో జరిగిన అండర్-14 బాలికల జిల్లా జట్టు ఎంపికలో ఆమె ఎంపికై నట్లు జిల్లా టెన్నిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కిషోర్‌కుమార్‌రెడ్డి తెలిపారు. వచ్చే నెల విజయవాడలో జరిగే టెన్నిస్ సింగల్స్ పోటీల్లోలో జిల్లా తరపున రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ప్రణీతరెడ్డిని టెన్నిస్ క్రీడాకారులు అభినందించారు.

యువత ఆదర్శంగా ఉండాలి

డీఎస్పీ మహేంద్ర



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డీఎస్పీ మహేంద్ర

మదనపల్లె సిటీ : యువత అందరికీ ఆదర్శంగా ఉండాలని డీఎస్పీ మహేంద్ర అన్నారు. శనివారం స్థానిక చౌడేశ్వరి కళ్యాణ మండపంలో థిల్లానా ది మెగా ఫెస్ట్ ఆఫ్ టాలెంట్ సాంస్కృతిక పోటీలను ప్రారంభించారు. కళలు భారతీయ సంస్కృతికి చిహ్నాలన్నారు. వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. చిన్నప్పటి నుంచి డ్యాన్స్ వంటికి నేర్చుకోవాలన్నారు. ప్రతిభ కనబరిస్తే ఉన్నతస్థాయికి ఎదగవచ్చున్నారు. థిల్లానా సంస్థ కళకు చేస్తున్న సేవలను కొనియాడారు. ప్రతి ఏడాది క్రమ తప్పకుండా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రతిభగల కళాకారులను వెలిసి తీస్తున్నారన్నారు. కార్యక్రమంలో టు టౌన్ సీఐ రాజారెడ్డి,థిల్లానా నిర్వాహకులు డ్యాన్సమాస్టర్ వెంకటేష్, అజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక పోటీలు :

థిల్లానా పోటీల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారుల డ్యాన్స్‌లు, సింగింగ్ అందరిని ఆకట్టుకున్నాయి. విద్యార్థులు డ్యాన్స్, సింగింగ్, పెయింటింగ్, మోహందీ, షార్ట్‌ఫిలిం విభాగాల్లో పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.

సెలవుల్లో తరగతులు నిర్వహించిన కాలేజీపై చర్యలు తీసుకోవాలి



నిరసన తెలియజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

మదనపల్లె సిటీ : సెలవు రోజుల్లో తరగతులు నిర్వహించిన కార్పొరేట్ కాలేజీలతోపాటు పలు కాలేజీలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నరసింహ డిమాండ్ చేశారు. శనివారం కాలేజీ ఎదుట నిరసన తెలియజేశారు. తరగతులు నిర్వహించకుండా అడ్డుకున్నారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం సెలవులు ఇవ్వాల్సి ఉండగా తరగతులు నిర్వహించి మానసిక వేదనకు గురి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం సెలవుల్లో తరగతులు నిర్వహించరాదని చెప్పినప్పటికీ దానిని పాటించకుండా తరగతులు నిర్వహిస్తున్నా విద్యాశాఖ అధికారులు మాత్రం పట్టించుకోకపోవడంపై మండిపడ్డారు. కార్యక్రమంల ఎస్ఎఫ్ఐ నాయకులు ఆఫ్రిద్, జయబాబు, హమీద్, మనోజ్, అనిల్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి స్కూల్‌గేమ్స్ పోటీలు

గుర్రంకొండ : మండల కేంద్రమైన గుర్రంకొండలో ఈనెల15 నుంచి 17 వరకు మూడు రోజుల పాటు మండల స్కూల్‌గేమ్స్ పోటీలు నిర్వహించనున్నట్లు మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ వెంకటేశ్వర ప్రసాద్ తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 15న వాలీబాల్, కబడ్డీ, చెస్, 16న యోగా, ఖోఖో, బ్యాడ్మింటన్, 17న అథ్లెటిక్స్ పోటీలు అండర్-14, అండర్-17 బాల బాలికల విభాగంలో నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. స్థానిక ఉర్దూ జెడ్పీహైస్కూల్ మైదానంలో ఈ పోటీలు జరుగుతాయన్నారు. పోటీల్లో మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, మున్సిపల్, మోడల్, గురుకుల పాఠశాలల విద్యార్థులు పాల్గొనవచ్చన్నారు. గెలుపొందిన వారు డివిజన్ స్థాయిలో నిర్వహించే స్కూల్‌గేమ్స్ పోటీల్లో పాల్గొంటారన్నారు. మండల స్థాయి పోటీల్లో పాల్గొనే విద్యార్థులు తప్పనిసరిగా వారు చదువుకొనే పాఠశాల హెడ్మాస్టర్ చేత ధృవీకరించబడిన మిడ్‌డే మీల్ పత్రము, ఈవెంట్ ఎంట్రీ పత్రము తప్పనిసరిగా వెంట తీసుకురావాల్సి ఉంటుందన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఉద్యోగుల బకాయిలు విడుదల చేయాలి



రణభేరి పోస్టర్లు ఆవిష్కరించిన యూటీఎఫ్ నాయకులు

పీలేరు రూరల్ : ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుల బకాయిలు వెంటనే విడుదల చేయాలని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జాబీర్ డిమాండ్ చేశారు. శనివారం పీలేరులో యూటీఎఫ్ రణభేరి పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెలా 15 నుంచి 19వ ఏదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగనున్న యూటీఎఫ్ రణభేరి జయప్రదం చేయాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యలపై నిర్వహించే రణభేరి కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా పీఆర్‌సీ, డీఏలు అరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. నాడు నేడు పనులు ఎక్కడికక్కడా ఆగిపోయాయని, పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సదాశివరెడ్డి, కోశాధికారి చంద్రశేఖర్, నాయకులు ఆదినారాయణ, సుధాకర్‌నాయుడు, అక్రమ్‌బాషా, వేణుగోపాల్, సురేంద్రరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, రమణమూర్తి, సుధాకర, విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధర్మసభ ఏర్పాటుకు తరలిరండి



మాట్లాడుతున్న అవధూత వెంకటసుబ్బారెడ్డి

మదనపల్లె రూరల్ : ములకలచెరువు మండలం వేపూరికోట గ్రామంలో వెలసిన అవధూత ఆదినారాయణస్వామి ఆశ్రమంలో ధర్మసభను ఏర్పాటు చేసేందుకు పాలకులు ముందుకు రావాలని అవధూత వెంకటసుబ్బారెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ...28 ఏళ్ల క్రితం గురువు ఆదినారాయణస్వామి ఆదేశాలతో ఆశ్రమం నెలకొల్పి, ఆజ్ఞ ప్రకారం యజ్ఞయాగాదులు నిర్వహిస్తున్నామన్నారు. నిత్యాన్నదాన కార్యక్రమం ద్వారా అనేకమందికి అన్నదానం నిర్వహించామన్నారు. కరోనా సమయంలో మదనపల్లె పట్టణంలో అన్నార్తుల ఆకలి తీర్చామన్నారు. లాభాపేక్ష లేకుండా ప్రజాసంక్షేమమే పరమావధిగా ఆశ్రమాన్ని నడుపుతున్నామన్నారు. భవిష్యత్తులో రానున్న విపత్తులను తట్టుకునేందుకు, భావితరాలకు ఎలాంటి కీడు కలగకుండా ధర్మసభను ఏర్పాటుచేసి యజ్ఞయాగాలు చేయాలని నిర్ణయించామన్నారు. పాలకులు ముందుకు వచ్చి ధర్మసభ ఏర్పాటుకు సహకరించాలని కోరారు.

మానవతా సేవలు విస్తృతం చేద్దాం

కలికిరి : మానవత సేవలను సంస్థ సభ్యులంతా కలిసి కట్టుగా మరింత విస్తృతం చేద్దామని సంస్థ కలికిరి శాఖ చైర్మెన్ రత్నశేఖర్ రెడ్డి అన్నారు. కలికిరి ఇందిరమ్మ కాలనిలోని సంస్థ కార్యాలయంలో ఆదివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ సభ్యులు, దాతల సహకారంతో ఇప్పటికే మానవత సేవలు ప్రజలకు అందుతున్నాయని, ఇంకా నూతన ఆలోచనలతో సేవలనందించడానికి ప్రతి ఒక్కరు తమ వంతుగా సహకరించాలని కోరారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం నేత సురేంద్రరెడ్డి రూ.5వేలు, విశ్రాంత ఎల్ఐసీ మేనేజరు వెంకట్రమణారెడ్డి రూ.10వేలు అందచేశారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు మల్‌రెడ్డి, శివారెడ్డి, వాహిద్, రమేష్, అల్లాబక్షు తదితరులు పాల్గొన్నారు.



సమావేశమైన మానవత సంస్థ సభ్యులు